క్లుప్తంగా

పక్కాగా ఓటర్ జాబితాలు



తహసీల్దార్ శ్యాంకుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల మండలంలో ఓటర్ జాబితాలు సిద్ధం చేస్తున్నట్లు తహసీల్దార్ వి.శ్యాంకుమార్ తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో ఆయన బుధవారం మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఓట్లు చేర్పు జరగుతుందన్నారు. ఓటర్లు నమోదుకు సంబంధించి 6–ఏ దరఖాస్తు పరిశీలించి ఓటు హక్కు కల్పిస్తామన్నారు. ఎస్.ఎం.పురం పరిధిలోని 254 పోలింగ్ కేంద్రంలో ఓటర్ల చిరునామాలకు సంబంధించి పూర్తి పరిశీలన చేసి ఓటర్ జాబితా రూపొందించామన్నారు. 90 పోలింగ్ కేంద్రాలకు జోనల్ అధికారులను నియమించామని, ప్రతి పోలింగ్ కేంద్రంపై ఎన్నికల అధికారులను నివేదిక అందజేస్తామన్నారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

ఘనంగా సంజీవయ్య జయంతి



సంజీవయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల: లావేరు మండలంలోని మురపాక శాఖా గ్రంథాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ పాలక సభ్యుడు రాంబాబు మాట్లాడుతూ దామోదర్ సంజీవయ్య బహుముఖ ప్రజ్ఞాశాలి అని, విలువలతో కూడిన వ్యక్తి అని అన్నారు. ముఖ్యమంత్రిగా అనేక సేవలను చేసిన వ్యక్తి అని కొనియాడారు.

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన మనజీర్ జిలానీ సమూన్‌ను ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మురళీధర్ బాబా, కె.వి.వి.సత్యనారాయణ ఉన్నారు.

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



స్వామివారికి పూజలు చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం రూరల్: సింగుపురంలోని నీలం జూట్ మిల్లు ఆవరణలో ఏర్పాటు చేసిన వేంకటేశ్వస్వామి విగ్రహాన్ని బుధవారం ఆవిష్కరించారు. మిల్లు యజమాని కృష్ణకాంత్ అగర్వాల్ శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఇదే మిల్లులో పనిచేస్తున్న మెకానికల్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ఎం.వి.ప్రసాద్ స్వామివారి విగ్రహాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. కార్యక్రమంలో జీఎం ఈశ్వరరావు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కంచరానకు జనరంజక కవి పురస్కారం ప్రదానం



పురస్కారం అందుకుంటున్న భుజంగరావు

శ్రీకాకుళం కల్చరల్: శ్రీకాకుళం నగరానికి చెందిన కంచరాన భుజంగరావుకు జనరంజక కవి ప్రతిభా పురస్కారం వరించింది. గుంటూరులో బుధవారం జరిగిన కార్యక్రమంలో రావి రంగారావు సాహిత్య పీఠం ఆధ్వర్యంలో పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఇన్‌కం టాక్సు ప్రిన్సిపల్ కమిషనర్ మొండెపు ప్రసాద్ నుంచి భుజంగరావు అవార్డును అందుకున్నారు. ఆయన రచించిన నీటి గింజల పంట (వచన కవితలు)కి ఈ పురస్కారం లభించింది.

నేటి నుంచి నగరంలో ఆకస్మిక తనిఖీలు

శ్రీకాకుళం: శ్రీకాకుళం నగర పరిధిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ షమీర్ అన్సారియా నిర్ణయించారు. రథసప్తమి సందర్భంగా గురువారం ఉదయం తనిఖీలు నిర్వహించాలని మున్సిపాల్ అధికారులకు ఇప్పటికే జారీ చేశారు. రథసప్తమి తర్వాత కూడా ఈ తనిఖీలు కొనసాగించాలని భావిస్తున్నారు. ఇటీవల కమిషనర్‌గా బాధ్యతలను స్వీకరించిన ఆమె అన్ని విభాగాలతో సమీక్షా నిర్వహించడంతో పాటు నగరం అంతా తిరిగి పరిస్థితులు తెలుసుకున్నారు.

భక్తిశ్రద్ధలతో వసంతపంచమి



గార: కె.మత్స్యలేశంలోని బుద్దా పాఠశాలలో విద్యార్థినుల నృత్యప్రదర్శన

సరస్వతీదేవి పుట్టిన రోజును బుధవారం వసంతపంచమిగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాలు, పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసాలు ఉత్సాహంగా జరిగాయి. పిల్లలకు సరస్వతీ కటాక్షం చేకూరాలని కోరుతూ తల్లిదండ్రులు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే అమ్మవార్లను సరస్వతీదేవిగా అర్చకులు అలంకరించారు. పలుచోట్ల సరస్వతీదేవి విగ్రహావిష్కరణలు జరిగాయి. శ్రీకాకుళం పీఎన్ కాలనీలోని వరసిద్ధి వినాయక పంచాయతన దేవాలయంలో వసంతపంచమి సందర్భంగా సుమారు 500 మంది చిన్నారులతో అర్చకులు అక్షరాభ్యాసాలను చేయించారు. ఆలయ ట్రస్టు చైర్మన్ పి.జగన్మోహనరావు ఆధ్వర్యంలో ఏడు విడతలుగా కార్యక్రమాన్ని నిర్వహించారు.



గార: సాందీపని విద్యాలయంలో సామూహిక అక్షరాభ్యాసాలు



శ్రీకాకుళం న్యూకాలనీ: వాడాడ జంక్షన్‌లోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో సరస్వతీదేవి విగ్రహావిష్కరణ



శ్రీకాకుళం కల్చరల్: సరస్వతీదేవిగా విజయదుర్గ



శ్రీకాకుళం కల్చరల్: మొండేటివీధిలో సరస్వతీ మాతగా లలితాదేవి



ఎచ్చెర్ల క్యాంపస్: కుశాలపురం ప్రభుత్వ పాఠశాలలో అక్షరాభ్యాసం నిర్వహిస్తున్న అక్షయ సేవా సంస్థ ప్రతినిధులు



శ్రీకాకుళం న్యూకాలనీ: విశాఖ స్కూల్‌లో సరస్వతీ పూజలో చైర్మన్ డాక్టర్ మధుసూదన్, హెచ్‌ఎం తదితరులు



శ్రీకాకుళం కల్చరల్:బాలత్రిపుర కాలభైరవ ఆలయంలో సామూహిక సరస్వతీ పూజలు



శ్రీకాకుళం కల్చరల్:సత్యసాయి మందిరంలో అక్షరాభ్యాసాలు



శ్రీకాకుళం కల్చరల్:అయ్యయ్యస్వామి ఆలయంలో అక్షరాభ్యాసాలు

వైభవంగా విగ్రహ ప్రతిష్ట

జి.సిగడాం: సంతవురిటిలో వేణుగోపాలరావు ఆలయ పునఃప్రతిష్ట మహోత్సవాలు బుధవారం వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతిష్ట ఉత్సవాలు ఆలయ ధర్మకర్త బాలబొమ్మ శ్రీనివాసరావు, గ్రామస్తుల సమక్షంలో చేపట్టారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

రణస్థలం: మండల కేంద్రం జే.ఆర్.పురంలో గల షిర్డీ సాయిబాబా ఆలయం 19వ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. సాయిబాబాను ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్‌కుమార్ దర్శించుకున్నారు.



అధిక సంఖ్యంలో హాజరైన భక్తులు

గ్రామాల స్వరూపం మారింది

• ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



ఇబ్రహింబాద్‌లో గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాల స్వరూపం మారిందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ఇబ్రహింబాద్‌లో ఉపాధి హామీ పథకం నిధులు రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, రూ.17.05 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనం, రూ.21.08 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలను బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ భవనాలు, పూర్తిస్థాయి సౌకర్యాలు, సిమెంట్ రోడ్డులు, డ్రైనేజీలు నిర్మించడంతో గ్రామాల స్వరూపం మారిందన్నారు. అర్హుల ఇంటి వద్దకే గ్రామ వలంటీర్లు వెళ్లి ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నారన్నారు. ప్రజలు గత టీడీపీ పాలనతో ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనను పోల్చి చూడాలన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్‌సీపీని గెలిపించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి, పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, పార్టీ మండల అధ్యక్షుడు ముద్దాడ శంకర్, నాయకులు బెండు రామారావు, మాడుగుల మురళీధర్‌బాబా, బోర సాయిరాంరెడ్డి, బగ్గు రాజారావు, అంబటి రాంబాబు, బొడ్డేపల్లి సుధాకర్, మొదలవలస కృష్ణారావు, కొత్తకోట సూర్యారావు, సూర అప్పారావు, ఇన్‌చార్జి ఎంపీడీఓ రామ్మోహన్, పీఆర్ డీఈ సీతన్నాయుడు, జేఈ సూర్యచంద్ర, ఉపాధి హామీ ఏపీఓ శోభాదేవి, స్థానిక ఎంపీటీసీ సూర వెంకటరమణ, నాయకులు సీపాన ఎర్రన్నాయుడు, కిల్లి సరోజనమ్మ, కిల్లి రఘురాం, పూజారి తవిటి నాయుడు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

గోదాంల ప్రారంభం..

ఎచ్చెర్ల: లావేరు మండలం తాళ్లవలస, బెజ్జిపురం గ్రామాల్లో లావేరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన బహుళ ప్రయోజన సౌకర్య గోదాంలను ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గోదాంలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాల్లో రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ మీసాల సీతంనాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జ్ మీసాల శ్రీనువాసరావు, లావేరు పీఏసీఎస్ చైర్మన్ బూరాడ చిన్నారావు, మండల ప్రధాన కార్యదర్శి దేశెట్టి తిరుపతిరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు దన్నాన అప్పలనాయుడు, ఇజ్జాడ వెంకటరమణ, బాడిత దొరబాబు, గొర్లె సూరీడు, లావేరు పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఎచ్చెర్ల: లావేరు మండలం బెజ్జిపురంలో గోదాంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

విద్యార్థులకు క్రీడా దుస్తులు వితరణ



క్రీడాదుస్తులు ధరించిన విద్యార్థులతో ఉషాకిరణ్ తదితరులు

శ్రీకాకుళం న్యూకాలనీ: క్రీడల అభివృద్ధితోపాటు క్రీడాకారులకు బాసటగా నిలవడంలో ప్రభుత్వంతోపాటు దాతలు కూడా సహకరిస్తే వారికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని బ్యాంక్ ఆఫ్ బరోడా బలగ బ్రాంచ్ సీనియర్ మేనేజర్ పిసిని ఉషా కిరణ్ అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాత్రునివలసలో నిరుపేదలైన 25 మంది విద్యార్థులకు ఏకరూప క్రీడా దుస్తులను బుధవారం అందజేసి ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయికి విద్యార్థులను తీర్చిదిద్దుతున్న పాఠశాల పీడీ రాజనాల సతీష్ రాయుడిని అభినందించారు. హెచ్‌ఎం ఐడీవీ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ కొల్లి చంద్రకళ, ఉపాధ్యాయులు కరణం శ్రీహరి, తాండ్ర వెంకట రమణ మూర్తి, పూజారి రవి, బలివాడ ప్రభాకర్‌రావు, దాష్టి సుధామణి, రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ జిల్లా అధ్యక్షులు పిసిని వసంతరావు, గొటివాడ సుభద్రాదేవి, షాజాది భాను, రమణ ఉన్నారు.

17న త్యాగరాజస్వామి ఆరాధనోత్సవం

శ్రీకాకుళం కల్చరల్: ఈనెల 17వ తేదీన సంప్రదాయం కూచిపూడి గురుకులంలో ఆనందో బ్రహ్మ, స్పిరుట్యువల్ టాబ్లెట్, పి.ఎస్.ఎస్.ఎం. మాస్టర్ల సంయుక్త ఆధ్వర్యంలో త్యాగరాజ స్వామి వారి ధ్యాన ఆరాధనోత్సవాలు జరగనున్నాయి. ఈ విషయాన్ని నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు.

16న మెగా వైద్య శిబిరం

శ్రీకాకుళం అర్బన్: సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండే లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో రథసప్తమి పర్వదినం సందర్భంగా ఈ నెల 16వ తేదీన మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు క్లబ్ అధ్యక్షులు పొన్నాడ రవి కుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని కూడా నిర్వహిస్తామని.. ఆసక్తి ఉన్నవారు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని కోరారు. వైద్యులు డాక్టర్ బొడ్డేపల్లి సురేష్, తమ్మినేని వేణుగోపాల్, అన్నెపు శివ ప్రసాద్, పైడి సింధూర, సీపాన దేవిప్రసాద్ హాజరై రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గ్రంథాలయ నిర్మాణానికి రూ.2 లక్షల సాయం



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: బుడుమూరు యూత్ అసోసియేషన్ గ్రంథాలయం నిర్మాణానికి అరబిందో ఫార్మా సీఎస్ఆర్ నిధుల నుంచి రూ.2 లక్షలు వితరణ చేశారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఈ చెక్కును యూత్ అసోసియేషన్ సభ్యులకు ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ చేతుల మీదుగా బుధవారం అందించారు. అరబిందో హెచ్ఆర్ జీఎం కమలాకర్ రెడ్డి, శ్రేయాస్ పరిశ్రమ హెచ్ఆర్ జీఎం గోపాలకృష్ణారెడ్డి, బుడుమూరు గ్రామ నాయకులు చిట్టిబాబు, బొడ్డ రవిబాబు, కింతలి రమేష్‌బాబు, పెదనాయిని సత్యనారాయణ, కనకరాజు, లక్ష్మణరావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక భవనానికి శంకుస్థాపన



శంకుస్థాపనలో పాల్గొన్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేటలో జగనన్న కాలనీలో గ్రామ మాజీ సైనిక ఉద్యోగుల అసోసియేషన్ సమాజిక భవనం నిర్మాణానికి మూడు సెంట్ల స్థలం కేటాయించారు. ఈ స్థలంలో భవన నిర్మాణానికి ఎంపీపీ మొదలవలస చిరంజీవి బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం రూ. 50 వేల విరాళంగా అందజేశారు. ప్రజలు, గ్రామ యువత సంక్షేమానికి మాజీ సైనిక ఉద్యోగులు కృషిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రగతిలో కీలకంగా వ్యవహరించాలని కోరారు. సర్పంచ్ కొత్తకోట పూర్ణచంద్రరావు, గ్రామ మాజీ సైనిక ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సీపాన అప్పారావు, మాజీ సైనిక ఉద్యోగులు పైడి నాగేశ్వరరావు, పైడి నారాయణమూర్తి, పొట్నూరు నారాయణమూర్తి, సత్తారు రాము పాల్గొన్నారు.

సంజీవయ్యకు ఘనంగా నివాళి



శ్రీకాకుళం అర్బన్: సంజీవయ్య విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): సంజీవయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న సూరిబాబు, శ్రీకాంత్ తదితరులు

శ్రీకాకుళం అర్బన్: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి.. దివంగత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య అని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. సంజీవయ్య జయంతి సందర్భంగా బుధవారం శ్రీకాకుళం నగరంలోని బాపూజీ కళామందిరం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంజీవయ్య కర్నూలు జిల్లాలోని మారుమూల గ్రామమైన పెద్దపాడు గ్రామంలో దళిత కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొన్నారన్నారు. 1950లో తాత్కాలిక పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికయ్యారని, రాజకీయాల్లో ఎదిగి నెహ్రూకి అత్యంత ప్రీతిపాత్రుడుగా ఉండి 1952లో రాజ్యాంగం ఏర్పడిన తర్వాత అప్పటి మద్రాస్ శాసనసభకు ఎన్నికై అనేక పదవులు చేపట్టారని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు రెల్ల సురేష్, మంత్రి నరసింహమూర్తి, కూరాకుల వెంకటరావు, డి.గోవింద మల్లిబాబు, ఎస్.ధర్మారావు, కె.త్రినాథరావు ఉన్నారు.

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): దామోదర్ సంజీవయ్య సేవలు చిరస్మరణీయమని తూర్పుకాపు, కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్లు మామిడి శ్రీకాంత్, అంధవరపు సూరిబాబు అన్నారు. శ్రీకాకుళం రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ వద్ద ఉన్న సంజీవయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు పొన్నాడ రుషి, డి.శ్రీనివాస్, భాను, గోవింద్, నాయుడు, సునీల్, మధు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమం చేరువ



బ్రోచర్‌ను అందజేస్తున్న రామ్‌మనోహర్‌నాయుడు

• యువనేత రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం రూరల్: అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు అన్నారు. మండల పరిధిలోని చింతాడ, టి.మన్నయ్యపేట, కె.మన్నయ్యపేట, నందగిరిపేట, తురకపేట, కంచారావువానిపేట, సనపలవానిపేట గ్రామాల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేసి బ్రోచర్లను అందజేశారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదోనని వలంటీర్లను అడిగి తెలుసుకున్నారు. శ్రీకాకుళం నియోజకవర్గంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు నేతృత్వంలో మంచినీరు, సాగునీరు, సీసీరోడ్లు, డ్రైనేజీలకు సంబంధించిన పనులన్నీ పూర్తి చేశామన్నారు. ఎల్లో మీడియా, తెలుగుదేశం పార్టీ నేతలు మాటలు విని పొరపాటున టీడీపీకి ఓటువేస్తే మనచేయి మనమే నరుక్కునట్లు అవుతుందన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనువాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి జనార్దనరావు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

జి.సిగడాం: నిద్దాం గ్రామంలో ఎంపీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు వైస్ ఎంపీపీ మీసాల సాధ్వీమణి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ కృషితో అన్ని గ్రామాలకూ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రజలంతా సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలబడి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మీసాల రాంబాబు, బుడారి లక్ష్మణరావు, ఎర్నేన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.